సూర్య
18 వ వసంతంలోకి
అన్నమయ్య
సోమవారం 10 మార్చి 2025 : పేజీలు 8



### రాజుల వారి దరహాసం

# ఆర్ఆర్ఆర్‌ని కలిసిన జేఎమ్ఆర్

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** హైదరాబాదులో జరిగిన ఒక పుట్టిన రోజు కార్యక్రమం లో రాజుల వారి దరహాసం కొట్టువచ్చినట్లు కనపడింది. శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు ను రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు కలవడం తో రాజుల మధ్య చలోక్తులు తో కార్యక్రమం ఆహ్లాద వాతావరణం ఏర్పడింది.ఇద్దరి మధ్య జరిగిన సంభాషణ తో నవ్వులు పువ్వులు పూయించగా రాజుల దరహాసం అలాగే ఉంటుందని పలువురు చమత్కరిస్తున్నారు.




## రూ.10 కోట్ల పెట్టుబడి

# రూ.100 కోట్ల రాబడి

**-అధికారుల అడ్డగోలు అవినీతి**

**-స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు నిర్లిప్తత**

**-తన కబ్జాల కోసం వ్యవస్థలకు మరకలంటించిన రిటైర్డ్ ఉద్యోగి**



రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కోట్ల రూపాయలు పెట్టుబడిగా పెట్టి లాభాలు గడించాలంటే చాలా తెలివితేటలు ఉండాలి. వాటికి తోడు మంచి లాయర్ల సపోర్టు దొరకాలి. రాజకీయ నాయకుల అండదండలు ఉండాలి. అధికారులతో అనుకూల సంబంధాలు నెరపాలి. ఇవన్నీ ఉన్నప్పటికీ అదనంగా అదృష్టం కూడా ఉండాలి. రియల్ ఎస్టేట్లో భూమి కొనేవాళ్లకే ఈ తంటాలన్నీ!. కాగితాలు కొనేవాళ్లకు ఇన్ని అవసరం లేదు. ఇద్దరు ముగ్గరు కింది స్థాయి అధికారులను కొంటే చాలు. వాళ్లను దాటి సమస్య తలెత్తితే ఉన్నతస్థాయి అధికారులను రెండు మూడు సార్లు కొంటే చాలు. ఈ రూట్లో దూసుకెళ్లిన ఒకతను ఆలు లేదు.. చూలు లేదు.. కొడుకు పేరు సోమలింగడు అన్న చందాన పది కోట్లు పెట్టుబడి పెడితే 100 కోట్లు రాబడి వచ్చింది. అంటే 10 కోట్లకు 90 కోట్లు లాభమన్నమాట. అతనెవరై ఉంటారా అని ఆలోచిస్తున్నారా..! మరెవరో కాదు ఆయనే. తాళ్లపాక రెవెన్యూ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి. వ్యవస్థలంటే చిత్తు కాగితాల వ్యాపార సంస్థల లెక్కన భావించే ఆయన ఇంత లాభం గడించడానికి ఎన్ని వ్యవస్థలను ఎలా భ్రష్టు పట్టించాడో చూద్దాం.

## సోమవారం ఓపెన్ సజావుగా సాగేనా?

**-కో ఆర్డినేటర్ లు నిబంధనల మేర వ్యవహరిస్తారా?**

**-స్టడీ సెంటర్‌ల హంగామాకు అడ్డుకట్ట పడేనా?**



**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** ఓపెన్ ఇంటర్ పరీక్షలు గత మూడు పరీక్షలు ఒక ఎత్తు అయితే సోమవారం నుండి జరిగే ఓపెన్ పరీక్షలు సజావుగా సాగేనా అని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యం గా కో ఆర్డినేటర్ లు నిబంధనల మేర వ్యవహరిస్తారా అనే సందేహాలు పలువురు వ్యక్తం చేస్తున్నారు. గడచిన మూడు పరీక్షలలో సెంటర్ల వద్ద కాపు కాసి హంగామా చేస్తున్న స్టడీ సెంటర్‌ల నిర్వాహకులు సోమవారం నుండి ఎలాగైనా తమ పంతం నెగ్గించుకునేందుకు ఇప్పటికే ధన ప్రయోగంతో పాటు ఇతర ప్రయోగాలు కూడా సిద్ధం చేశారు.పాస్ గ్యారంటీ పేరుతో ఫీజులు వసూలు చేసుకొని ఇప్పుడు పరీక్షలు కట్టుదిట్టంగా జరుగుతుండడంతో డబ్బులు కట్టిన అభ్యర్థులు స్టడీ సెంటర్ల పై ఒత్తిడి తెస్తుండడంతో ఎలాగైనా ఓపెన్ పరీక్షలు గతంలో జరిగినట్లు చూసి కాపీ విధానంలో జరిపేందుకు రంగం సిద్ధం చేశారని వినికిడి. మరి చూడాలి ఉన్నతాధికారులు నిబంధనల వ్యవహరిస్తారో లేక ఉదాసీనంగా వ్యవహరిస్తారో..

## మహిళలను మహారాణులను చేయడమే లక్ష్యం

**-ఆంధ్రప్రదేశ్లో మహిళలకు స్వర్ణ యుగం,,,**

**-పారిశ్రామికవేత్తలుగా తయారు చేసేందుకు భారీగా ప్రణాళికలు,,,**

**-ఆశ అంగన్వాడీలకు గ్రాట్యుటీ,,,**

**- తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** మహిళలను మహారాణులుగా తయారు చేసే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు.ఆదివారం నాడు పార్లమెంట్ క్యాంప్ కార్యాలయం నందు ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మహిళలకు స్వర్ణ యుగం మొదలైందని, మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేసి ప్రపంచ పటంలో తలెత్తుకుని నిలబడేలా పక్క ప్రణాళికతో మహిళలకు పెద్దపీట వేస్తున్నామని, చేనేత రంగం ద్వారా మహిళలకు చేయూతనిస్తూ మహిళా ప్రగతికి ప్రతి జిల్లాకు 60 లక్షల రూపాయలు కేటాయించారని, రాష్ట్ర్వవ్యాప్తంగా లక్ష మంది




మిగతా 2లో

అవరోధాలను అధిగమించి

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

**- జిల్లా అడిషనల్ ఎస్పీ ఎం.వెంకటాద్రి**



2లో



**- అట్టహాసంగా ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవం**

**- అలరించిన సినీ నేపథ్య గాయకులు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు**

సూర్య

సోమవారం
10 మార్చి 2025

## మహిళలను మహారాణులను చేయడమే లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి)**మహిళలకు ఉచిత కుటుంబం పంపిణీ చేశారని, మహిళలకు మహిళల కోసం మహిళల చేత డ్వాక్రా ఉత్పత్తులను రికార్డు స్థాయిలో విక్రయించారన్నారు. చిన్న తరహా వ్యాపారాలను మహిళలు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ ఒప్పందం కుదుర్చుకుని రాపిడుతో మహిళలకు 30 వేల వరకు లబ్ధి చేకూరేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని మహిళల చేత అరకు కాఫీ అవుట్ లను ఏర్పాటు చేసి మహిళలు మహారాణులను చేస్తున్నామని, 17.73 కోట్లతో లక్షకు పైగా అంగన్వాడి వర్కర్ల గ్రాట్యుటీ అందిస్తున్నామని, అలాగే ఆశా వర్కర్లకు కూడా గ్రాట్యూటీ అమలు చేశామన్నారు. విశ్వకర్మ ద్వారా లక్ష రూపాయల రుణం అందించే మహిళలకు ఆర్థికంగా మద్దతుగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది ఈ సందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బ నరసయ్య నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్,మాజీ మండల అధ్యక్షుడు కోవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## అవరోధాలను అధిగమించి విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : ఇంజనీరింగ్ విద్యలో నూతన ఒరవడిని సృష్టిస్తున్న పుంగనూరు రోడ్డులోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ వార్షికోత్సవ సంబరాలు (ఏస్ ఫీస్టా -2025) శనివారం రాత్రి అటహాసంగా జరిగాయి.ప్రతిపత్తి హెూదా (అటానమస్) పొందిన తర్వాత మొదటిసారిగా రాయలసీమ జిల్లాల్లో మంచి గుర్తింపు పొందిన మదనపల్లె సమీపంలోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అన్నమయ్య జిల్లా అడిషనల్ ఎస్పీ ఎం.వెంకటాద్రి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న టెక్నాలజీని అందిపుచ్చుకొని సృజనాత్మకతను పెంపొందించుకొని మంచి మార్పులు తీసుకురావాలని కోరారు.అలాగే ప్రతి విద్యార్థి కూడా దురాలవాట్లకుదూరంగా ఉండి లక్ష్యం దిశగా అడుగులు వేయాలన్నారు.మరో అతిథి సీఐ కె.వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి విద్యార్థులను కలుపుకొని చక్కగా చదువుకొని భవిష్యత్తులో ముందుకెళ్లాలని వివరించారు.కాలేజ్ మేనేజ్మెంట్ అడిషనల్ ఎస్పీ వెంకటాద్రిని మరియు ఇన్స్పెక్టర్ కళా వెంకటరమణని శాలువాతో సత్కరించి మెమెంటోలను అందజేశారు.అనంతరం కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ ఆర్.రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి టెక్నాలజీని అందిపుచ్చుకొని భవిష్యత్తులో ముందుకెళ్లాలని వివరించారు.కళాశాల ప్రెసిడెంట్ ఎం.నాగమల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వివరించారు.కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో మరియు పట్టుదలతో ప్రతి విద్యార్థి కష్టపడి చదివితే ప్రతి విషయంలోనూ విజయం సాధించవచ్చునని తెలియజేశారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.సతీష్ బాబు విద్యార్థుల ఉద్దేశిస్తూ క్రమశిక్షణతో మెలగాలని వివరించారు.కళాశాల అకాడమిక్ టాపర్లను ముఖ్య అతిథి మరియు అతిథులను చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.సాంస్కృతిక క్రీడా పాటవాలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు కళాశాల మేనేజ్మెంట్ బహుమతులు ప్రధానం చేశారు.ఇందులో భాగంగా విద్యార్థులుప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నేపథ్య గాయని గాయకులు రచితా రాయప్రోలు మరియు ధనుంజయ్ తమ సంగీత విభావరితో విద్యార్థినీ విద్యార్థులను అలరించారు.ఈ కార్యక్రమంలో ఏస్ ఫీస్టా 2025 కన్వీనర్ మరియు కో-కన్వీనర్ కళాశాల అకాడమిక్ మరియు ఐక్యూఏసీ డీన్లు,వివిధ విభాగాధిపతులు,అధ్యాపకులు మరియు విద్యార్థినీ,విద్యార్థులు వారి తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రూ.10 కోట్ల పెట్టుబడి...రూ.100 కోట్ల రాబడి

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:**
కడప - రాజంపేట ప్రధాన రహదారిలో బోయినపల్లి వద్దనున్న తాళ్లపాక ఆర్చికి రెండు వైపులా 15 ఎకరాలా 31 సెంట్ల భూమి ఉంది. ఇది మన్నూరు రెవెన్యూ గ్రామ పరిధిలోకి వస్తుంది. దీనికి సంబంధించి ఈసీ చూస్తే రెండు ఎంట్రీలే ఉన్నాయి. ఒకటోది 2000 అక్టోబర్ 22న ఏపీఐఐసీ అప్పటి జోనల్ మేనేజరు రాజంపేట ఇన్ఫో కంప్యూటర్ ఎడ్యుకేషన్ సెంటరుకు 1 ఎకరా 7 సెంట్లు రిజిస్ట్రేషన్ చేసిచ్చినట్లు ఉంది. డాక్యుమెంట్ నెంబరు 1396/2000. రెండోది ఆ డాక్యుమెంటును 2010 మే 21న రద్దు చేసుకున్నట్లు ఉంది. అంటే ఇప్పటికీ రిజిస్ట్రేషన్ పరంగా ఈ భూమి ఆర్ఎస్ఆర్లో ఎవరిపేరుతో ఉందో వాళ్ల వారసులదే (ఆర్ఎస్ఆర్లో కటారు కొండమ్మతోపాటు మరో ముగ్గురి పేరు మీద ఉంది). 1బి, అడంగల్ చూస్తే మాత్రం మొత్తం 15.31 ఎకరాలూ టీటీడీ పేరిట ఉంది. ఫీల్డు మీద చూస్తే అన్నమయ్య థీం పార్కు, గంగిరెడ్డి డిగ్రీ కాలేజీ, బీఈడీ కాలేజీ, అన్నమాచార్య ఉద్యాన కళాశాల, కొత్తగా కడుతున్న ఇంద్ర భవనం, సిమెంటు ఇటుకల ఫ్యాక్టరీ ఉన్నాయి.




**నిషేధిత జాబితా ఇష్టారాజ్యం**

కాసులకు కక్కుర్తి పడిన గత కలెక్టర్ నిషేధిత భూముల జాబితాను ఇష్టారాజ్యంగా తయారు చేశాడు. మొదటి నుంచీ నిషేధిత భూముల జాబితాలో ఉన్న 53వ సర్వే నెంబరును అందులో నుంచి తీసేశాడు. జర్నలిస్టులు, న్యాయవాదులు ఈ విషయాన్ని బయటపెట్టి మీడియా ముఖంగా ప్రశ్నించడంతో ఆ సర్వే నెంబరును 5 భాగాలు చేసి ఆస్తి పంపకం చేసేశాడు. ఆ వివరాలు జోడిస్తూ 2023 నవంబర్ 27వ తేదీ మళ్లీ నిషేధిత జాబితాలోకి ఎక్కించాడు. ఆ ప్రకారం 53/1లో 2 ఎకరాలా 43 సెంట్లు ఏపీఐఐసీ ఎవరికో అమ్మడమో, లీజుకివ్వడమో చేసిందంట. (ఎవరికైందీ తెలీదు, అమ్మినారో, లీజుకిచ్చినారో కూడా తెలీదు) 53/2లో 8 సెంట్లు రోడ్డు ఉందంట. 53/3లో 3 ఎకరాలా 42 సెంట్లను ఏపీఐఐసీ అన్నమాచార్య కాలేజీకి అమ్మేసిందంట. వాళ్లు ఇప్పుడక్కడ కళ్యాణ మండపం కడుతున్నారంట. ఇంకా ఇటుకల ఫ్యాక్టరీ కూడా నడుపుతున్నారంట. (ఈ కొనుగోలు ఈసీలో ఉండదు. రిజిస్ట్రేషన్ జరగలేదని అప్పటి సబ్ రిజిస్ట్రార్ రాతపూర్వకంగా చెప్పేశారు కూడా). 53/4లో 7 ఎకరాలా 6 సెంట్లలో అన్నమయ్య పార్కు ఉందంట (2007లో అప్పటి కలెక్టర్ 53, 54 రెండు సర్వే నెంబర్లలో కలిపి 5 ఎకరాలా 35 సెంట్లు మాత్రమే కేటాయించారు. తర్వాత కేటాయింపులు జరగలేదు. మరి 53 ఒక్క సర్వే నెంబర్లోనే 7.6 ఎకరాలు టీటీడీకి ఎలా వచ్చింది). 53/5లో 1 ఎకరా 60 సెంట్లు ఏపీఐఐసీ ఎవరికో అమ్మడమో, లీజుకివ్వడమో చేసిందంట (ఎవరికైందీ తెలీదు, అమ్మినారో, లీజుకిచ్చినారో కూడా తెలీదు). మొత్తమ్మీద ఈ సర్వే నెంబరులో 14 ఎకరాలా 59 సెంట్లు మాత్రమే నిషేధిత జాబితాలో పెట్టారు. మిగతా 72 సెంట్ల ప్రస్తావన ఇందులో లేదు.

**డ్యూటీ అంటే క్యాష్ తీసుకుని, కళ్లు మూసుకుని సంతకాలు పెట్టడమేనా?**

ఏదైనా భూమి ఫలానా వాళ్లదని చెప్పాలంటే రిజిస్ట్రేషన్ రికార్డయినా ఉండాలి. రెవెన్యూ రికార్డయినా ఉండాలి. ఈ 53 సర్వే నెంబర్లోని 15.31 ఎకరాలకు ఎలాంటి రిజిస్ట్రేషన్ రికార్డూ లేదు. అంటే ఆర్ఎస్ఆర్ ప్రకారమే దీని వారసులను నిర్ణయించాలి. ఇక్కడ వారసులు ఉన్నట్లు కనిపించడం లేదు కాబట్టి ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. ఏ స్థాయిలో గోల్ మాల్ జరిగిందో కానీ అడంగల్, 1బి లో ఈ మొత్తం 15.31 ఎకరాలనూ టీటీడీ పేరిట ఎక్కించారు. కానీ టీటీడీ స్వాధీనంలో ఉండేది 5.35 ఎకరాలు మాత్రమే. మిగతా 10 ఎకరాలు ఎకరా



రూ.10 కోట్లు వేసుకుంటే రూ.100 కోట్ల భూమిని ఏపీఐఐసీ అమ్మడమో, లీజుకివ్వడమో చేసేసిందంట. ఏపీఐఐసీకి ఈ భూమిపై ఏ హక్కూ లేకున్నా ఇలా ఎలా చేయగలిగింది. నిషేధిత జాబితాలో వివరాలు పెట్టే ముందు అది నిజమా, కాదా అని చూడాల్సిన బాధ్యత కలెక్టరుకు లేదా? కలెక్టర్ డ్యూటీ అంటే క్యాష్ ఇస్తే కళ్లు మూసుకుని ఎవరో రాసిచ్చిన పేపర్లపై సంతకాలు పెట్టడమేనా?

**ఏపీఐఐసీ ఉన్నతాధికారులకూ వాటాలు**

ఈ విషయంపై పత్రికలు కథనాలు ప్రచురించినా, పలువురు ఫిర్యాదులు చేసినా ఏపీఐఐసీ ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు. అప్పటికప్పుడు జోనల్ మేనేజరును మాతృశాఖకు పంపినప్పటికీ కొద్దిరోజులకు మళ్లీ ఆయన్నే తెచ్చి ఆ సీటులో కూర్చోబెట్టారు. తద్వారా మా వాటా మాకు అందిందని, ఈ స్కామును తాము వెనకేసుకొస్తున్నామని, ఎలాంటి విచారణ గానీ, చర్యలు గానీ తీసుకునే ఉద్దేశ్యం తమకు లేదని స్పష్టం చేశారు.

**సబ్ కలెక్టర్, కలెక్టర్ చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏంటి?**

బోయినపల్లె వద్ద ఏపీఐఐసీ అనేదే లేదని, అదో పెద్ద బోగస్ ప్రాజెక్టని పత్రికలు ఆధారాలతో సహా కథనాలు ప్రచురించినా, నాయకులు ప్రెస్ మీట్లు పెట్టినా, నిరసన కార్యక్రమాలు చేపట్టినా, విద్యార్థి సంఘాలు గళమెత్తినా, ఫిర్యాదు చేసినా బాధ్యులైన అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. అధికార పార్టీ అనుబంధ విద్యార్థి సంఘమైన టీఎన్ఎస్ఎఫ్ నాయకులు కలెక్టరుకు ఫిర్యాదు చేసినా ఆయన చర్యలు తీసుకోలేదు. న్యాయవాదులు ఫిర్యాదు చేస్తే సబ్ కలెక్టర్ వారిపై కేసు పెట్టించింది. ఈ అక్రమాన్ని వాళ్లు హైకోర్టు దృష్టికి తీసుకెళ్లినా వాళ్లిచ్చిన ఫిర్యాదుపై చర్యలు లేవు. తమ ఫిర్యాదుపై ఏం చర్యలు తీసుకున్నారని సమాచార హక్కు చట్టం కింద అడిగినా సంబంధిత అధికారి సమాధానం కూడా ఇవ్వలేదు.



**ఆకేపాటిని రెచ్చగొట్టి ఇరికించారు**

బోయినపల్లి వద్ద భూభాగోతంపై స్థానిక కూటమి నాయకులతోపాటు ప్రభుత్వం కూడా ఆగ్రహం వ్యక్తం చేసింది. చర్యలు తీసుకోక తప్పని పరిస్థితి ఏర్పడింది. అయితే ఈ విషయంలో చర్యలు తీసుకోవడానికి సుముఖంగా లేని జిల్లా అధికారులు రిటైర్డ్ ఉద్యోగితో కలిసి స్కెచ్ వేసి మరీ ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ రెడ్డిని ఇరికించారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అందులో భాగంగానే ఎన్టీఆర్ నగర్లో ఆయన అనుచరులకు సంబంధించిన కాంప్లెక్స్ కూల్చారు. దీని వెనుక ఇంత లోతైన కుట్ర ఉంటుందని పసిగట్టలేకపోయిన ఆకేపాటి అనుచరులకు అన్యాయం జరిగిందని వచ్చి అక్కడ వాలిపోయారు. అందుకోసమే కాచుకుని కూర్చున్న జిల్లా అధికారులు గంటల వ్యవధిలోనే జేసీ కోర్టుకు హాజరు కావాలని నోటీసులు ఇచ్చేశారు. బోయినపల్లి ప్రాంతంలో రెవెన్యూ రిటైర్డ్ ఉద్యోగి కబ్జాలపై ఎలుగెత్తిన వాళ్లంతా దాదాపు ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నారు. ఆకేపాటి భూములకు సంబంధించి అధికారులు చెబుతున్నదే నిజం అనుకుని ఆ ప్రకారం చూసినా వాటి విలువ ఐదు నుంచి పది కోట్ల రూపాయలు మాత్రమే. అదీ ఎక్కడో మారుమూల. అదికూడా కంటికి రెప్పచాటుగా చేసిన వ్యవహారమే అయి ఉండొచ్చు. ఆకేపాడు ప్రాంతంలో డీకేటీ భూమి ఎకరా రూ.5లక్షలకన్నా ఎక్కువ ఉండదు. ఆ లెక్కన వంద ఎకరాలు రూ.5కోట్లు మాత్రమే. ఆ ఏరియాలో ఉండే అందరి కబ్జాలూ కలిపి వెయ్యి ఎకరాలు అనుకున్నా రూ.50 కోట్లు మాత్రమే. అదే అన్నమయ్య స్టాచ్యూ వద్ద పట్టా భూమి అయితే ఎకరా రూ.15 కోట్లు. పదిఎకరాల కబ్జా అంటే రూ.150 కోట్లు. అంటే ఆకేపాడు ప్రాంతంలో 100 మంది కలిసి 1000 ఎకరాలు కబ్జా చేసినా ఇక్కడ ఒక్కడు చేసిన కబ్జాలో మూడోవంతు మాత్రమే అవుతుంది. పైగా ఇది ఏపీఐఐసీ, రెవెన్యూ విభాగాలతో పాటు టీటీడీని కూడా భ్రష్టు పట్టించి మరీ చేసిన, చేస్తున్న కబ్జా.

**కుటిల యత్నాల ఫలితమే నోటీసులు**

వ్యవస్థలను భ్రష్టు పట్టించిన రిటైర్డ్ ఉద్యోగి ఆగడాలపై రెండు మూడేళ్లుగా దండెత్తినవాళ్లు ఈ కుటిలయత్నాలను కనుగొన్నారు. న్యాయం న్యాయస్థానాల్లోనే దొరుకుతుందని, అధికారుల వద్ద దొరకదని ఒక నిర్ణయానికి వచ్చారు. అన్నమాచార్య యూనివర్సిటీ యాజమాన్యం తాళ్లపాక చెరువును ఆక్రమించిందని గ్రీన్ ట్రిబ్యునలును ఆశ్రయించాలని నిర్ణయించుకున్నారు. అందులో భాగంగా 60 రోజుల్లో చెరువులోని కబ్జాలను తొలగించాలని యూనివర్సిటీ ఛాన్సలరుకు, కలెక్టరుకు, ప్రిన్సిపల్ సెక్రటరీలకు లీగల్ నోటీసులు పంపించారు.

**కనీసం రూ.25 కోట్లు విలువ చేసే ఈ డాక్యుమెంట్ల సంగతేంటి?**

ఆకేపాటి కుటుంబ సభ్యుల పేర్లతో ఉన్న కొన్ని డాక్యుమెంట్లు నిబంధనల ప్రకారం లేవని తహసీల్దారు దగ?రుండి మరీ రద్దు చేయించారు. అదే విధంగా ఉండే మిగతా డాక్యుమెంట్లకు సంబంధించిన ఫిర్యాదులను, వార్తా కథనాలను ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదు. మన్నూరు, తాళ్లపాక రెవెన్యూ గ్రామాల పరిధిలోని కనీసం రూ.25 కోట్లు విలువ చేసే భూములకు సంబంధించి జరిగిన తప్పుడు రిజిస్ట్రేషన్ల వివరాలు కొన్ని చూద్దాం.

డాక్యుమెంట్ నెంబర్ 200/2010. 2010 జనవరిలో ఏపీఐఐసీ అప్పటి కడప జోనల్ మేనేజర్ కేవీ రమణారెడ్డి తన ప్రతినిధిగా ఏరియా మేనేజర్ రమణయ్యను పంపించి చొప్పా శశికళ అనే ఆమెకు చేయించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఇది. తాళ్లపాక రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబరు 1076/10లో ఉన్న 1.36 ఎకరాలు రాసిచ్చారు. ఎలాంటి ఆధారాలూ జత పరచలేదు. ఆస్తికి సంబంధించిన ఆధారాలు కాదుకదా కనీసం అడ్రస్ ప్రూవ్ కూడా పెట్టలేదు. తర్వాత తొమ్మిదేళ్లకు దిద్దుబాటు చేసుకున్నారంట. ఆ డాక్యుమెంట్ నెంబరు 1717/2019.

**డాక్యుమెంట్ నెంబర్ 201/2010.**

2010 జనవరిలో ఏపీఐఐసీ అప్పటి జోనల్ మేనేజర్ కేవీ రమణారెడ్డి తన ప్రతినిధిగా ఏరియా మేనేజర్ రమణయ్యను పంపించి చొప్పా గంగిరెడ్డి అనే వ్యక్తికి చేయించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఇది. మన్నూరు రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబరు 47/2లో ఉన్న 2.35 ఎకరాలు రాసిచ్చారు. ఎలాంటి ఆధారాలూ జత పరచలేదు. కనీసం అడ్రస్ ప్రూవ్ కూడా పెట్టలేదు. పైగా అప్పటికే ఆ భూమిపై వేరేవాళ్లకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఉన్నాయి. ఈసీలో వేరేవాళ్ల పేరు వస్తుంటే ఏపీఐఐసీ అధికారులు ఎలా రిజిస్ట్రేషన్ చేసివ్వగలిగారు.

సూర్య
ANNAMAIAH
అన్నమయ్య జిల్లా
సోమవారం
10 మార్చి 2025


## జాతీయ రహదారిపై బైకు, లారీ ఢీ కొని యువకుడు మృతి



**ఓబులవారిపల్లి మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం కడప, చెన్నై జాతీయ రహదారి లో మంగంపేట సమీపంలో బొమ్మవరం క్రాస్ వద్ద ఆదివారం బైక్ ను లారీ ఢీ కొన్న సంఘటనలో బైక్ మీద వెళుతున్న యువకుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.అక్కడ మృతి చెందినయువకుడుపుల్లంపేట మండలం అప్పయ్యరాజు పేట గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు (25) గా పోలీసులు గుర్తించారు. హుటాహుటిన సంఘటన స్థలానికి ఓబులవారిపల్లె యస్ ఐ మహేష్ నాయుడు తన సిబ్బందితో అక్కడికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని పోలీసులు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న తంబళ్లపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి

– అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన కుటుంబానికి ఆర్థికసాయం



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి మరోసారి మానవతాన్ని చాటుకున్నారు. పెద్దతిప్పసముద్రం మండలం, సంపతి కోటలో నివాసముంటున్న గంగంపల్లి శివన్న ఇల్లు అగ్నిప్రమాదంలో కాలి బూడి దయింది.దీంతో ఆ కుటుంబం సర్వం కోల్పోయింది.అయితే ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రూ.50 వేలను స్థానిక నాయకులు చేతుల మీదుగా ఆదివారం ఆ కుటుంబానికి అం దజేశారు.దీంతో శివన్న కుటుంబ సభ్యులు మమ్మల్ని ఆదుకున్న ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి యువనాయకులుమాచిరెడ్డి ఉమాశంకరరెడ్డి, మాజీ సర్పంచ్ ఎం. రవీంద్రారెడ్డి, అమరనాథ్ రెడ్డి,కార్గి శివారెడ్డి,ఉపసర్పంచ్ కె.మధుకర్ రెడ్డి, చలపతి,కానమ్మకలపల్లి శీన,రమణ, సి.వెంకటరమణ, గోపాల్, మద్దిరెడ్డి,సంపతి కోట వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకాపా మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా వి.ఎస్.రెడ్డి నియామకం

– శుభాకాంక్షలు తెలిపిన ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** వైఎస్సార్సీపి మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన వి.ఎస్.రెడ్డి ఎంపికయ్యారు.ఈ మేరకు ఆదివారం పార్టీ అధిష్టానం నియామక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా వి.ఎస్.రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ పదవి అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు,మాజీ సీఎం వై.ఎస్. జగన్మో హన్ రెడ్డి,రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డిలకు ఇందుకు సహకరించిన మదనపల్లి ఇంచార్జి నిస్సార్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి,మునిసిపల్ చైర్ పర్సన్ వి.మానూజా రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. నాతో పాటు వివిధ విభాగాలలో రాష్ట్ర కార్య దర్శులుగా నియమితులైన రేవతి బీరంగి, చంద్రమౌళిలకి అభినందనలు తెలియ జేస్తున్నామన్నారు. అంతేకాకుండా వైకాపా మేధావుల విభాగాన్ని బలోపేతం చేస్తానని, 2029లో పార్టీనిఅధికారంలోకి తీసుకొచ్చి, జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో వి.ఎస్.రెడ్డికి పలువురు వైసిపి నాయకులు,కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

### పీలేరు హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో

## ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు




**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెరిటేజ్ పీలేరు యూనిట్ మేనేజర్ పి. శివ శంకరయ్య అధ్యక్షత వహించగా, టెక్నో ప్రాజెక్ట్ మేనేజర్లు రామకృష్ణ, సుబ్రహ్మణ్యం నాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుమాట్లాడుతూ,మహిళలు సమాజ అభివృద్ధిలో అన్ని రంగాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా హెరిటేజ్ ఫుడ్స్ వ్యవస్థాపకులు, నారా చంద్రబాబు నాయుడుసతీమణి శ్రీమతి నారా భువనేశ్వరి , వైస్ చైర్‌పర్సన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ, తన శ్రద్ధ, కృషి ద్వారా హెరిటేజ్ డైరీ అభివృద్ధికి కీలకంగా మారారని తెలిపారు.1992లో స్థాపించబడిన హెరిటేజ్ డైరీ, నేడు 12 రాష్ట్రాల్లో విస్తరించి, దాని ఓమ్నిచానెల్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ద్వారా ప్రతిరోజూ 1.5 మిలియన్లకు పైగా గృహాలకు సేవలు అందిస్తోంది.ఈ సంస్థ రోజుకు 2.78 మిలియన్ లీటర్ల పాల ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని కలిగి ఉంది. అంతేకాకుండా, పాల సేకరణ వ్యవస్థను స్థిరీకరించడంతో పాటు, పశుసంవర్ధన, పోషణ, అభివృద్ధి వంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తోంది.మహిళా రైతులకు హెరిటేజ్ మేనేజ్మెంట్ భారీ ప్రోత్సాహకాలులిఈ సందర్భంగా హెరిటేజ్ పీలేరు మేనేజర్ పి.శివ శంకరయ్య, మహిళా రైతుల సంక్షేమం సంస్థకు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని పేర్కొన్నారు. ఇందులో భాగంగా, మహిళా రైతులకు ప్రమాద బీమా కింద రూ. 2,10,000/- అందిస్తోంది.ఫీడ్, క్యాల్షియం మినరల్ మిక్సర్‌పై 10% నుండి 20% వరకు సబ్సిడీ అందిస్తోంది. రైతులకు రూ. 50,000 నుండి రూ. 2,00,000 వరకు రుణసౌకర్యంకల్పిస్తోంది.70మందిమహిళారైతులకుఘన సన్మానం కార్యక్రమంలో 70 మంది మహిళా రైతులను శాలువాతో సత్కరించి, పూలహారాలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మహిళా రైతులుహర్షంవ్యక్తంచేస్తూ,తమకృషిని గుర్తించి, అంతర్జాతీయ మహిళా దినోత్సవంసందర్భంగా సన్మానించి, బహుమతులు అందజేసినందుకు హెరిటేజ్ మేనేజ్మెంట్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎపియంపిఎ జిల్లా యూనిట్ జనరల్ సెక్రటరీగా డాక్టర్ వి.దివ్య ఎంపిక



**మదనపల్లి రూరల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా యూనిట్ జనరల్ సెక్రటరిగా మదనపల్లి ప్రశాంత్ నగర్ నందు గల బెటర్ లైఫ్ ఆయుర్వేద హాస్పిటల్ స్థాపకులు డాక్టర్ వి.దివ్య ఎంపికయ్యారు.ఆదివారం చిత్తూరు యస్.వి. ఆర్ ఆయుర్వేద కళాశాల నందు జరిగిన ఆంధ్ర ప్రదేశ్ ఆయుర్వేద వైద్యుల సమావేశంలో ఆమెను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు అప్పగించిన ఈ పదవికి పూర్తిన్యాయం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబెర్ భానుప్రకాష్ రెడ్డి,ప్రిన్సిపాల్ రమేష్ బాబు, ప్రొఫెసర్ దత్తాత్రేయ,ఎపియంపిఎ చైర్మన్ భాను ప్రకాష్,ప్రెసిడెంట్ రాజేష్,జనరల్ సెక్రటరీరవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కాలనీలో మౌలిక వసతులకు శ్రీకారం

**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీ లో మౌలిక వసతులకు కల్పనకు కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ అధికార ప్రతినిధి కోట పల్లి బాబు రెడ్డి (పురుషోత్తం రెడ్డి) అన్నారు. ఈ మేరకు,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఎన్టీఆర్ కాలనీలో త్రాగునీటి పథకం బోరు తవ్వించి మోటారు ఏర్పాటు చేసి పైప్ లైన్లు కూడా ఏర్పాటు చేశామన్నారు. ఎన్టీఆర్ కాలనీలో ఇంటింటికి కులాయి ఏర్పాటుకు తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇప్పటికే ఇదే కాలనీలో సిమెంట్ కాంక్రీట్ రోడ్లు ఏర్పాటు చేస్తున్నామని అన్ని వీధులకు సిమెంట్ కాంక్రీట్ రోడ్లు ఇంటింటి కులాయి ఎమ్మెల్యే సహకారంతో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన అన్నారు.దీంతోకాలనీవాసులుకాలనీకు మౌలికవసతులు,అభివృద్ధి ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డితోనే సాధ్యమని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలోఆర్టీసీఎంప్లాయిస్ యూనియన్ పీలేరుడిపో అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనాథ్ రెడ్డి, ప్రముఖ నాయకులు పోలిశెట్టి సురేంద్ర, స్పోర్ట్స్ మల్లి. టిఎన్ఎస్ ఎఫ్‌ముబారక్,గాండ్ల విజయకుమార్, షరీఫ్, హరి, మునిరాజా, ఎన్టీఆర్ కాలనీవాసులు పాల్గొన్నారు.



## అవణి డిపాజిట్ పథకాన్ని సీనియర్ సిటిజన్స్ సద్వినియోగం చేసుకోవాలి

– డీసీసీబీ ఏజియం చంద్రకళ సూచన




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అవణి డిపాజిట్ పథకాన్ని సీనియర్ సిటిజన్స్ సద్వినియోగం చేసుకోవాలని ది చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ ఏజియం చంద్రకళ కోరారు. ఆదివారం స్థానిక జిఆర్టి హైస్కూల్ నందు జరిగిన సమావేశంలో ఏజియం మాట్లాడుతూ చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నందు సీనియర్ సిటిజన్ మహిళలకు 8.40% వడ్డీ వస్తుందన్నారు.అలాగే కరపత్రాలు విడుదల చేసి పథకం గురించి అవగాహన కల్పించారు. 333 రోజులకు అవణి డిపాజిట్ పథకం8.30% వడ్డీతో మహిళలు ఉపయోగించుకోవడానికి ఈ నెల మార్చి 07,2025 నుండి మార్చి 31,2025 వరకు మాత్రమే అవకాశం ఉందన్నారు.ఇందులో కనిష్ట డిపాజిట్ రూ.10 వేలకు పైబడి స్వీకరించబడునని చెప్పారు.మీ డిపాజిట్లకు డి.ఐ.సి.జి.సి ఇన్సూరెన్స్ రక్షణ కలదని వివరించారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో పొదుపు చేయండి.వాణిజ్య బ్యాంకుల కంటే అదనపు వడ్డీ పొందవచ్చునని పేర్కొన్నారు.విశ్రాంత బ్యాంక్ మేనేజరును గొల్లపూడి తిరుపతి రావు మాట్లాడుతూ జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో డిపాజిట్ చేసి అత్యధిక వడ్డీని పొందవచ్చునని తెలిపారు. ముఖ్యంగా అవణి డిపాజిట్ పథకం క్రింద డిపాజిట్ చేయడం వలన సీనియర్ సిటీజన్లు అధిక ప్రయోజనం పొందవచ్చునని సూచించారు.కావున ఈ అవకాశాన్ని ఆసక్తి వున్న వారందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ సీనియర్ అసిస్టెంట్ వాణి,సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎన్.మునిగోపాలకృష్ణ,ధనలక్ష్మి,రాయల్ యూత్ సొసైటీ వ్యవస్థాపకులు రేగడి ప్రసాద్ రాయల్ మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
సోమవారం 10 మార్చి 2025

# శ్రీ కోదండ రామాలయంలో శాస్త్రోక్తంగా మహా సంప్రోక్షణ



### కార్యక్రమాలకు హాజరైన టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు

**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ :** టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించే ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి పవిత్రోత్సవాల్లో భాగంగా ఆదివారం చివరి రోజు సంప్రోక్షణ కార్యక్రమాలకు టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి టీటీడీ పర్యవేక్షణలో ఆలయ లాంచనాలతో అర్చకులు స్వాగతం పలికారు. ఇందులో భాగంగా చివరి రోజు ఆలయ అర్చకులు సంప్రోక్షణ కార్యక్రమాలను పాంచరాత్ర ఆగమం ప్రకారం వైష్ణవ సంప్రదాయ పద్ధతిలో శాస్త్రోక్తంగా నిర్వహించడం జరిగింది. మొదటగా శ్రీ సీతారామ లక్ష్మణ మూలవర్లను ఉత్సవమూర్తులను శ్రీ సూక్త, పురుష సూక్త, లక్ష్మీ సూక్త, విష్ణుసూక్త వేద పఠనంతో అభిషేకించి ముస్తాబు చేయడం జరిగింది. అనంతరం భగవత్ పుణ్యావాచనం, మూర్తి హోమం, శ్రీమద్రామాయణ హోమం, పంచసూక్త హోమములు పూర్ణాహుతి నిర్వహించారు. వృషభ లగ్నంలో ఆలయ





మహాసంప్రోక్షణ,మహాకుంభాభిషేకము, స్వర్ణపుష్పార్చనముభక్తిశ్రద్ధలతోనిర్వహించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు స్వామి వారి దివ్య దర్శన భాగ్యము కల్పించి మంగళ హారతి తీర్థ ప్రసాద వినియోగం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, డిప్యూటీవోలు నటేష్ బాబు, గోవిందరాజ, సెల్వం, ప్రశాంతి, ఏసీలు వెంకటేశ్వర్లు, మనోహర్, సదా లక్ష్మీ, రామరాజు తదితరులు పాల్గొన్నారు.





# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో సేవాకార్యక్రమాలు

### లయన్స్ క్లబ్ సేవలు ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి - డిస్ట్రిక్ట్ గవర్నర్ పిఎంజెఎఫ్ లయన్ గౌతమ్





**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు లయన్ శివారెడ్డి తెలిపారు. కొత్తపేట రామాపురం హై స్కూలు నందు పదవ తరగతి పిల్లలకు ఎగ్జామ్ ప్యాడ్స్,పెన్స్ పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా మదనపల్లె రోడ్డు సోని పరి గ్రానైట్స్ నందు చలివేంద్రం, కంసల వీధి హరి పాపులర్ షూ కంపెనీ నందు చలివేంద్రము మరియు శ్రీ పద్మావతి షుగర్, బీ.పీ, థైరాయిడ్ క్లినిక్ వారి ఆధ్వర్యంలో ఉచితముగా షుగర్,బీ.పీ పరీక్షలు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న పిఎంజెఎఫ్ లయన్ గౌతమ్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ క్లబ్ కు అధికార పర్యటన సందర్భంగా చేసినందుకు నా చేతుల మీదుగా పలు సేవ కార్యక్రమాలు ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషంగా ఉందని, ఆయన ప్రశంసలతో కొనియాడారు. అనంతరం దాతలు లయన్ హరినాథ్‌రెడ్డి,లయన్‌రామ్‌పరమేష్‌నిశాద్,లయన్ శివారెడ్డి, లయన్ మిక్కిలినేని ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ మా వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవా చేయాలనే ఉద్దేశంతోనే ఈరోజు హాస్పిటల్లో ఉచితంగా బీపీ షుగర్ టెస్ట్ లు చేపించినట్లు వారు తెలిపారు. అలాగే పదవ తరగతి విద్యార్థులు విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు పంపిణీ చేసి అనంతరం ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.యం.టి కో- ఆర్డినేటర్ లయన్ పి.యస్.హరినాథ్ రెడ్డి, జోన్ చైర్మన్ లయన్ షేక్ మహమ్మద్, డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ వి.హరీష్ చంద్ర(బబ్లూ),కార్యదర్శి షేక్ ఇందాద్ అహమ్మద్,కోశాధికారి లయన్ జి.కిషోర్ కుమార్ రెడ్డి,లయన్ అశోక్ రెడ్డి,లయన్‌వి.నారాయణరెడ్డి,లయన్‌యస్.రామాంజనేయ రెడ్డి, లయన్ మిక్కిలినేని ప్రసాద్ నాయుడు, లయన్ డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి,లయన్‌డాక్టర్‌మహేశ్వర్‌రాజు, లయన్ జి.రామ్మోహన్ రెడ్డి,లయన్ శ్రీనివాసులు(భూపతి), లయన్ ప్రకాష్ రెడ్డి,లయన్ నాగముని రెడ్డి,లయన్ జ్ఞానతేజ,లయన్ రాధా కృష్ణ,లయన్ రత్నమాచారి,లయన్ రాంపరమేశ్,హరి పాపులర్ సిబ్బంది,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.




# నెరవేరిన జ్యూస్ ఫ్యాక్టరీ కార్మికుల దశాబ్దాల కల

### - ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే జహా



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి గ్రామీణ మండలం,వలసపల్లి పంచాయతీలో ఉన్న జ్యూస్ ఫ్యాక్టరీలో 15 ఏళ్ల క్రితం పనిచేసిన కార్మికులకు అప్పటి యాజమాన్యం తమ కార్మికుల కోసం ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఇళ్ల స్థలాలను మంజూరు చేసింది.ఈ క్రమంలో భూ అక్రమణదారుల చర్యలతో గత పాలకుల నిర్లక్ష్య కారణంగా 15 ఏళ్లుగా లబ్ధిదారులు ఇళ్లనిర్మాణంచేపట్టేందుకుఅవాంతరాలు ఎదురుకావడంతో ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో సానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా లబ్ధిదారుల నిర్మాణానికి ఆదివారం భూమిపూజచేశారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ253 కుటుం బాలు ఇళ్లపట్టాలు మంజూరు కాబడి 15 ఏళ్లుగాకాలాయపను జరుగుతున్న నేపథ్యంలో అధికారులతో మాట్లాడిలబ్ధిదారులుఇల్లు నిర్మి ంచుకునేందుకు అనుమతులు ఇప్పిం చడం జరిగిందని ఇక ఈ క్రమంలోనే నేడు వాళ్లు ఇల్లు నిర్మాణానికి భూమిపూజ నిర్వ హించి నట్లు తెలిపారు. నవీన్‌చౌదరి,కత్తిలక్ష్మన్న, వెం కట రమణ,పెద్దఎత్తునలబ్ధిదారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాయచోటి నందలి సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం నందు పదవ తరగతి చదువుకుంటున్న పేద విద్యార్థినిలకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గంగయ్య యాదవ్ దాత ఆర్థిక సహకారంతో 50 మంది బాలికలకు పరీక్ష సామాగ్రి అట్ట ,పెన్ను, పెన్సిల్ ,స్కేలు, మొదలగున వస్తువులను ఉచితంగా కంపెనీ చేయడం జరిగిందని అన్నమయ్య జిల్లా బీసీసంక్షేమ సంఘ అధ్యక్షురాలు పద్మ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థినులందరికీ మహిళా శుభాకాంక్షలు తెలియజేస్తూ చక్కగా చదువు కోవాలని అన్ని రంగాలలో రాణించాలని తెలియజేశారు. అనంతరం బీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట రమణ యాదవ్ మాట్లాడుతూ చదివే భవిష్యత్తుకు పునాది అని విద్యార్థినిలకు తెలియజేశారు. బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు మాట్లాడుతూ బీసి సంఘం సభ్యులను విద్యార్థినిలకు పరిచయం చేస్తూ చదువే ఒక ఆయుధమని ఎన్ని ఆటంకాలు వచ్చినా చదువు ను కొనసాగాలని తెలియజేశారు. అనంతరం ప్రిన్సిపాల్ రమణ మాట్లాడుతూ చదువు యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు వివరించడం జరిగినది. దాత గంగయ్య మాట్లాడుతూ మీరు కష్టపడి చదివి మంచి మార్కులతో పాస్ కావాలని ఆశీర్వదించారు. ఉపాధ్యాయుల సంకా రామయ్య మల్లికార్జున జయరాం, వెంకటరమణ యాదవ్ నాగేశ్వర విద్యార్థులకు ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో శరత్ కుమార్ వై వి శివయ్య , వార్డెన్ లావణ్య , తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన అరుణ కుటుంబ సభ్యులకు చెక్కును అందజేసిన ఎమ్మెల్యే నల్లారి

**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలోని చెన్నారెడ్డి కాలనీకి చెందిన చెన్నూరి అరుణ ప్రమాదంలో గాయపడటంతో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పీలేరు పట్టణ అధ్యక్షులు, చెన్నారెడ్డి కాలనీ ఇంచార్జ్ దల వాయి సురేష్ కుమార్ రెడ్డి (కంచి సూరి)ఇచ్చిన సమాచారంతో బాధితురాలు అరుణ సత్యనారాయణ ముఖ్యమంత్రి సహాయ నిధి కింద దరఖాస్తు చేసుకోవడంతో స్పందించిన ముఖ్యమంత్రి కార్యాలయం రూ.1, లక్షా 66వేల 738 రూపాయలు చెక్కు రావడంతో ఆదివారం ఉదయం నగిరిపల్లిలో పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తన చేతుల మీదుగా చెక్కును అందజేశారు. చెక్కులు



తీసుకున్నబాధితురాలుఅరుణభర్త సత్యనారాయణ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎంఎల్ఏకిషోర్‌కుమార్ రెడ్డి, సురేష్ కుమార్ రెడ్డికు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# బ్రహ్మోత్సవాల పోస్టర్లు,ఆలయ చరిత్ర కరపత్రాలు ఆవిష్కరణ

## టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు



**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్** : రాగల శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఏప్రిల్ 6వ తేదీ నుంచి 15వ తేదీ వరకు టీటీడీ ఆధ్వర్యంలో అత్యంత వేడుకగా బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో బ్రహ్మోత్సవాల పోస్టర్లు , ఆలయ చరిత్ర కరపత్రాలను ఆదివారం టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు సమీప అధికారులతో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను అత్యంత పకడ్బందీగా గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈ సంవత్సరము అత్యంత వేడుకగా పద్ధతి ప్రకారం నిర్వహిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఏప్రిల్ 6వ తేదీ శ్రీరామనవమి పోతన జయంతి, ద్వజావరోహణం , 9వ తేదీ హనుమంత వాహనం, 10వ తేదీ గరుడ వాహనం, 11వ తేదీ అత్యంత వేడుకగా సీతారామ కళ్యాణోత్సవం, 12వ తేదీ రథోత్సవం నిర్వహించడం జరుగుతుందని అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు ప్రారంభమవుతున్నాయన్నారు. విశేష సంఖ్యలో భక్తులు బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలన్నారు. ఆలయ చరిత్రలోకి వెళితే శ్రీమహావిష్ణువు త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడిగా అవతరించాడు. సతీ, సోదర సమేతంగా శ్రీ కోదండరామస్వామి దండకారణ్యంలో నడయాడుతుండగా సీతాదేవికి దప్పిక కావడంతో అమ్మవారి దప్పిక తీర్చేందుకు స్వామివారు విల్లు చేతపట్టి అంబువును భువిలోకి సంధించగా జలము ఉద్భవించడంతో అమ్మవారి దాహార్తి తీరిందని ఏకశిలా నగరం అనేడీ పవిత్ర ప్రాంతంలో ఉన్న ఆధారాలను బట్టి తెలుస్తోంది. కాలక్రమమైన ఒంటిమిట్ట రామతీర్థంగా పేరు గడిచిందని తెలుస్తోంది. సీత అన్వేషణ సమయంలో శ్రీరామ చంద్రునికి ఈ ప్రాంతంలో నివసిస్తున్న జామవంతుడు సహకరించాడని తెలుస్తోంది. జాంబవంతుడు నిత్యము సీతారామ లక్ష్మణ మూర్తులను సేవించిన మూలవిరాట్ గర్భగుడిలో ఉన్నట్లు ఆధారాలు స్పష్టంగా చెబుతున్నాయి. ఆలయ జీనోర్ధారణ విషయాల్లో కి వెళ్తే ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయాన్ని మూడు దశలుగా నిర్మించారని14వశతాబ్దంలోఆలయ నిర్మాణం ప్రారంభమై 17వ శతాబ్దంలో పూర్తయిందని ఆలయంలోని శాసన పలకలు చెబుతోంది. ఉదయగిరిని పరిపాలించిన కంపరాయలు ఈ ప్రాంతంలో సంచరిస్తారని చెబుతారు. వేటపై జీవించే వంటడు, మిట్టడు ఇక్కడికి వచ్చిన కంపరాయలకు స్వయంగా స్వామి వారు తన విల్లు సహాయంతో అంబు సంధించి జలాన్ని వెలువరించిన ప్రాంతంలో దాహార్తిని తీరుస్తరని చరిత్ర చెబుతోంది. వీరి ఇరువురి కోరికపై కంపరాయలు ఒంటిమిట్ట ప్రాంతాన్ని నిర్మిస్తారని తెలుస్తోంది. కీ.శ.1356 లో బుక్కరాయలు కోదండ రామాలయ నిర్మాణాన్ని ప్రారంభించాడు. తర్వాత కాలంలోవిజయనగరరాజులు,మట్లి రాజులు, ఆలయానికి గర్భాలయం, రంగమంటపం, మహా ప్రాంగణం, గోపురం ,రధంనిర్మించడంజరిగింది.ఒంటిమిట్టచుట్టుపక్కల గ్రామాల రాబడిని స్వామివారి నిత్య పూజ కార్యాలకు ఖర్చు చేయడం జరిగింది . తరువాత గడచిన కాలంలో వావిలా కొలను. సుబ్బారావు అనే రామభక్తుడు ఆలయ జీర్ణోదరణ అభివృద్ధికిభిక్షాటనతోసేకరించివచ్చిన ధనాన్ని రామసేవకే వినియోగించిఆలయ అభివృద్ధికి కృషి చేయడం జరిగింది. ఈవిధంగా చెప్పుకుంటూ పోతే రామాలయ స్థల పురాణం ఎంతో ఉందని తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవోవీరబ్రహ్మం,డిప్యూటీవోలునటేష్‌బాబు, గోవింద రాజ, సెల్వం, ప్రశాంతి, ఏసీలు వెంకటేశ్వర్లు, మనోహర్, సదా లక్ష్మీ, రామరాజు తదితరులు పాల్గొన్నారు.



# జపాన్ ఐజు విశ్వవిద్యాలయంతో మిట్స్ అవగాహన ఒప్పందం



**కురబలకోట,మేజర్ న్యూస్ :** జపాన్‌లోని ఐజు విశ్వవిద్యాలయంతో కురబలకోట మండలం,అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రపంచ విద్యా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయని, కళాశాలకు పరిశోధన అవకాశాలను మెరుగుపరచడం మరియు విద్యార్థులు అధ్యాపకులకు ప్రపంచవ్యాప్త బహిర్గతం అందించడం లక్ష్యంగా ఒక ఆశాజనక విద్యా భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేసిందని, విద్యార్థులు వివిధ విభాగాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కార్యక్రమాలను పూర్తి చేయడానికి మార్గాలు,విద్యా ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ఉమ్మడి పరిశోధన ప్రాజెక్టులు,క్రాస్-కల్చరల్ లెర్నింగ్ కోసం విద్యార్థి అధ్యాపకుల మార్పిడి కార్యక్రమాలు మరియు ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా పాఠ్యాంశ అభివృద్ధి ఈ అవగాహన ఒప్పందం ముఖ్య ఉదేశ్యమన్నారు.సుకహర సునియో,బోర్డ్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్స్ చైర్‌పర్సన్,అధ్యక్షుడు (ఐజు) విశ్వవిద్యాలయం,ఈ అవగాహన ఒప్పందంపై సంతకం చేసినట్లు ఆయన అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ కరస్పాండెంట్ విజయ భాస్కర్ చౌదరి మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం మిట్స్ యొక్క అంతర్జాతీయ ప్రయత్నాలలో ఒక ప్రధాన మైలురాయిని సూచిస్తుందని, ఉన్నత విద్యను కోరుకునే మా విద్యార్థులకు కొత్త మార్గాలకు జపానులోని ఈ విశ్వవిద్యాలయం మాకు ఒక మార్గదర్శమన్నారు.ప్రభావవంతమైన విద్యా మరియు పరిశోధన సహకారాలకు ఒక వేదికను ఏర్పాటు చేస్తుందని, విద్యార్థులు,అధ్యాపకులు మరియు పరిశోధకులకు డైనమిక్ మరియు సహాయక వాతావరణాన్ని సృష్టించడంలోను ఈ సహకారం అర్ధవంతమైన ప్రపంచ మార్పిడి,వినూత్న పరిశోధన విద్యా నైపుణ్యానికి మార్గం సుగమం చేయడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ అవగా హన ఒప్పందంకార్యక్రమంలోసీనియర్‌మేనేజర్‌ఇంటర్నేషనల్ యు.విజయ లక్ష్మీ, సుకహర సునియో,బోర్డ్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్స్ చైర్‌పర్సన్,అధ్యక్షుడు టాట్సుకి కవాగుచి, డైరెక్టర్,సీనియర్ అసోసియేట్ పాల్గొన్నారు.

# క్రైస్తవ మహిళలు భక్తితో ముందుకు సాగాలి



**రైల్వేకోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** సమాజంలో ఉన్న క్రైస్తవ మహిళలు భక్తితో ముందుకు తాగాలని రైల్వేకోడూరు ఎస్ ఏ ఎల్ సి చర్చి పాస్టర్ ఇమ్మానియేల్ బాబు అన్నారు. ఆదివారం కోడూరు పట్టణంలోని ప్రధాన రహదారి పక్కనే ఉన్న లూథరన్ చర్చిలో మహిళలచే ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో భాగంగా సంఘ పెద్దలు పాలెం భాను,ప్రకాష్,ప్రభాకర్‌తో పాటు మహిళలను ఘనంగా పూలమాలతో సన్మానించారు ఈ కార్యక్రమం మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం చేయలేని సందర్భంలో ఎట్టకేలకు ఆది వారం నిర్వహించినట్లు సంఘ పెద్దలు తెలిపారు. ప్రతి ఏటా మహిళల దినోత్సవాన్ని జరుపుతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు మండలంలో చుట్టుపక్కల ప్రాంతాల నుండి వచ్చినభక్తులకుఅన్నదానకార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు వారు తెలిపారు. అనంతరం పాస్టర్ ఇమ్మానియేల్ బాబు పాల్గొన్న భక్తులకు దైవ సందేశాన్ని అంద జేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ అమ్మ ఎస్ మంజుల, డాక్టర్ థామస్ సతీమణి మేరీ గ్లోరీ, పాలెం మేరీ, స్వర్ణ, రచనా సుందర్, రాణీసంయుక్త, పద్మ సుకేసిని, మేరీ హెలెన్, తోపాటు సంఘానికి చెందిన మహిళలు పాల్గొన్నారు.

# నిస్వార్థ సేవకు మారుపేరు లయన్స్ క్లబ్

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర హైస్కూలు నందు తిరుపతి అరవింద కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే ప్రేమాలయం వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుస్తులు పంపిణీ చేయడం జరిగిందని అధ్యక్షులు లయన్ పి.శివారెడ్డి తెలిపారు అనంతరం ముఖ్య అతిథిగా పాల్గొన్న డిస్ట్రిక్ట్ గవర్నర్ పిఎంజెఎఫ్ లయన్ గౌతమ్ మాట్లాడుతూ జోన్ 12 లో లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ సేవలు ముందంజలో ఉన్నందుకు సభ్యులందరికీ ధన్యవాదములు తెలిపారు. అలాగే ఉచిత కంటి వైద్య శిబిరం మరియు వృద్ధులకు బట్టల పంపిణీ కార్యక్రమానికి నన్ను అతిథిగా పిలిచినందుకు చాలా సంతోషంగా ఉందని ఈ అవకాశాన్ని ప్రజలందరూసద్వినియోగంచేసుకోవాలనికోరారు. అనంతరం దాతలు లయన్ ఆంజనేయరెడ్డి,లయన్ మిక్కిలినేని ప్రసాద్ నాయుడు, రిటైర్డ్ ఎస్బిఐ ఆఫీసర్ చిత్తూరు నివాసి సుబ్రమణ్యం శెట్టి మాట్లాడుతూ వావంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతో మావంతుగా కంటి వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలందరికీ అన్నదాం చేసి వృద్ధాశ్రమంలో వృద్ధులకు బట్టలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే సేవ చేయడానికి మావంతుసహాయసహకారాలుఅందజేస్తామనితెలిపారు.లయన్స్ సభ్యులు,రామాపురంమండలనాయకులు,ఆశ్రమంసిబ్బంది పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సుగవాసి

**రాజంపేట రూరల్ మేజర్ న్యూస్ :** రాజంపేట పట్టణంలో శుభ కార్యక్రమాలకు రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రాజంపేట పట్టణం లోని తోట కళ్యాణ మండపంలో జరిగిన ప్రముఖ సీనియర్ పాత్రికేయులు ముదాం రామ చంద్రయ్య కుమార్తె అనుపమ - వినయ్ ల నిశ్చితార్ధకార్యక్రమానికిహాజరై వధూవరులను ఆశీర్వదించారు.అలాగేరాజంపేటమండలం చుండువారిపల్లెగ్రామంలోవియ్యాల సుబ్బరాయుడు కుమార్తె రెడ్డి ప్రసన్న - దేవ భార్గవ్‌ల నిశ్చితార్థకార్యక్రమానికి హాజరయ్యా రు.వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పలు పురుకుటమిపార్టీలనాయకులు పాల్గొన్నారు.



## క్షేత్రస్థాయి నుండి భాజపాను బలోపేతం చేయడమే లక్ష్యం

– పార్టీ మండల రూరల్ అధ్యక్షులు టి.వెంకటరమణా రెడ్డి స్పష్టం





**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేయడమే లక్ష్యమని ఆ పార్టీ మదనపల్లి మండల రూరల్ అధ్యక్షులు తరికొండ వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. ఆదివారంకోళ్లబైలుపంచాయతీ,జగన్ కాలనీ లోబూత్‌స్థాయిసమావేశంనిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీసారథ్యంలోదేశం అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకె ళ్తోందని కొని యాడారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం లో భాగస్వామి అయిన బిజెపి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తోంద న్నారు. ఇటీవల ఢిల్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధిం చడం బిజెపి పాలన పట్ల ప్రజల నమ్మకానికి నిదర్శనమన్నారు.ముమ్మందు దేశం మరింత అభివృద్ధి సాధించడం ఖాయమని ఆయన ధీమావ్యక్తంచేశారు.అనంతరంజగన్ కాలనీ లోనెలకొన్నసమస్యలనుప్రత్యక్షంగా తిలకించి పరిష్కారానికి చర్యలు తీసుకుం టామని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు గంధర్వ రెడ్డి,కె.దేవా,బి.శ్రీకాంత్‌పాల్గొన్నారు.

## కలికిరి విశ్రాంత విద్యాశాఖా అధికారికి గౌరవ డాక్టరేట్



**కలికిరి మేజర్ న్యూస్:** కలికిరిలో, మండల విశ్రాంత విద్యాశాఖ అధికారిగా పనిచేసి, ప్రస్తుతం ఇండియన్ పబ్లిక్‌హైస్కూల్ డైరెక్టర్ గా ఉన్నవై ఆదినారా యణ రెడ్డికి,భారత్ వర్చువల్ యూనివర్సిటీ బెంగుళూరు వారు ప్రభుత్వ విద్యాశాఖ అధికారిగా, ప్రైవేటు విద్యారంగానికిచేసినసేవలకు,సోషల్ సర్వీ సెస్‌కు శనివారం మార్చి 8వ తేదీనశివాజీ నగర్‌లోనిహొటల్ ఏ జె ఇంట ర్నేషనల్ లో జరిగిన కార్యక్రమంలో గౌరవ డాక్టరేట్ ను ప్రధానంచేశారు.వీరితోపాటుమదనపల్లి ర ఘునాథ్ రెడ్డికి, భాకరాపేట జనార్దన్ రెడ్డికి, పుంగనూరు చంద్రమోహన్ కు కూడా గౌరవ డాక్టరేట్లు ప్రధానం చేయ బడ్డాయి.ఈసంద ర్భంగాఆదినారాయణరెడ్డిమాట్లాడుతూ విద్యా రంగానికిఈపురస్కారంతోనాబాధ్యత మరింత పెరిగిందని జీవి తాంతం విద్యారంగంలోనే విద్యార్థులకు సేవలు అందిస్తానని తెలిపారు.

## భారత్ న్యూజిలాండ్ ఫైనల్ మ్యాచ్లో తిలకిస్తున్న అభిమానులు




**నందలూరు మేజర్ న్యూస్:** మండల లోని ఆర్ అండ్ బి బంగ్లా సమీపంలో శనివారం జరిగిన భారత్ న్యూజిలాండ్ ఐసీసీ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ ను అభిమానులు గెలిపిం చేందుకు ఐకెపిఎస్ నాయకులు ఆధ్వర్యంలో డిజిటల్ స్క్రీన్ ను ఏర్పాటు చేశారు. శనివారం మధ్యాహ్నం 2.30 గంట లకు ప్రారంభమైన మ్యాచ్ను మండలంలోని ప్రజలందరూ విచ్చేసి ఆనందంగా వీక్షిం చారు.ఒక ఇన్నింగ్ మ్యాచ్ ముగిసిన తర్వాత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తేడా అభిమానులకు అల్పాహార విందును లయన్ డాక్టర్ జయ భాస్కర్ రావు ఏర్పాటు చేయ డం జరిగింది. మ్యాచ్ పూర్తయి వరకు అభి మానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలోఐకేపీఎస్‌నాయకులు, కూటమి ప్రభుత్వ నాయకులు, లైన్స్ క్లబ్ సభ్యులు, క్రీడాభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**వీరబల్లి, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండల కేంద్రంలో నీ మండల పరిషత్ కార్యాల యంలో ఉదయం 10 గంటలకు మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తు న్నట్లు ఎంపీడీవో నూర్జహాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల సాధారణ సర్వ సభ్య సమావేశానికి ఎం పీటీసీలు, సర్పంచులు, కో.. ఆప్షన్ సభ్యులు మండల స్థాయి అధికారులు, ఆయా శాఖల అధికారులు సమగ్ర నివేదికలను గ్రామపంచాయతీ కార్యదర్శులు తీసుకొని తప్పక హాజరుకావాలని తెలిపారు.



# శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు ప్రారంభం



తొలిరోజు సీతారామలక్ష్మణఆంజనేయులు తెప్పపై విహారం




**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు ఆదివారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. విద్యుద్దీపాలు, పుష్పాలతో సర్వాంగసుం దరంగా అలంకరించిన తెప్పపై సీత లక్ష్మణ ఆంజనేయ సమేతంగా శ్రీరామచంద్రమూర్తి దర్శనమిచ్చారు.ముందుగా సాయంత్రం 6 గంటలకు సీత లక్ష్మణ ఆంజనేయ సమేత రామచంద్రుని ఉత్సవమూర్తుల ఊరేగింపు మొదలైంది. ఆలయ నాలుగు మాడ వీధుల గుండా పుష్కరిణి వద్దకు చేరుకుంది. తొలిరోజుసీతారామలక్ష్మణఆంజనేయ స్వామి వారు పుష్కరిణిలో తెప్పపై మూడు చుట్లు తిరిగి భక్తులను ఆశీర్వదించారు. వేదం, గానం, నాదం మధ్య తెప్పోత్సవం వేడుకగా జరిగింది.ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చినజీయర్ స్వామి, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, డిప్యూటీఈవోలోకనాథం,ఈఈలు సుబ్ర హ్మణ్యం, సుధాకర్, డి ఈ చంద్ర శేఖర్, గార్డెన్‌డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, వీజీవో సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణదేవరాయ జాతీయ అవార్డు గ్రహీతలకు ఘనసన్మానం




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** శ్రీకృష్ణదేవరాయ జాతీయ అవార్డును అందుకున్న ఎన్.మునిగోపాల కృష్ణ ధనలక్ష్మి దంపతులకు మదనపల్లి సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఆదివారం స్థానిక జిఆర్టి ఉన్నత పాఠశాల నందు జరిగిన సమావేశంలో మునిగోపాలకృష్ణ ఆయన సతీమణి ధనలక్ష్మిలకి శాలువ,పూలమాలతో సన్మానించి,జ్ఞాపిక,శ్రీకృష్ణ దేవరా యల కాంస్య విగ్రహం,శ్రీకృష్ణదేవరాయలు మెడల్,శ్రీకృష్ణ దేవరా యల అవార్డు సర్టిఫికెట్లను అందించి వారు అందిస్తున్న సేవలను అభినందించారు.ఓవైపు సామాజిక సేవా కార్యక్రమాలు మరోవైపు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషనును సమర్థవంతంగా నిర్వహించడం,మరోవైపు సీనియర్ సిటిజన్స్ ఎదుర్కొంటున్న సమస్యలను సమాజానికి చాటిచెప్పే విధంగా లఘుచిత్రాల ద్వారా చైతన్య పరచడంతోపాటు అన్నిరంగాల,సంఘాల కార్యక్రమాలకు హాజరై తమవంతు సహాయ,సహకారాలు అందిస్తున్న వారి సహకా రాన్ని కొనియాడారు.రాష్ట్ర జాతీయస్థాయిలో అందిస్తున్న సేవలను దక్కిన ఈ అవార్డు ఇందుకు నిదర్శనమన్నారు.ఇందులో భాగంగా జ్ఞానోదయ విద్యాసంస్థ అధిపతి కామకోటి ప్రసాదరావు,ప్రొఫసర్ శ్రీనివాసులు,డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు,నవల రచయిత టియస్‌పి కృష్ణమూర్తి,రాయల్ యూత్ సొసైటీ అధ్యక్షులు రేగడి ప్రసాద్ కుమార్,డిల్లీ యూని వర్శిటీ ప్రొపెసర్ డాక్టర్ చంద్ర శేఖర్,సెక్రటరీ కరుణాకర్,కోశాదికారి ఉస్మాన్ సాహెబ్,ఉపాధ్యక్షులు జగన్ మోహన్,ఆర్గనైజర్ కృష్ణమూర్తి,నాగరాజ,ముని గోపాలకృష్ణ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎన్.ముని గోపాలకష్ణ ఆయన సతీమణి ధవలక్ష్మిలు మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి అవార్డును అందుకోవడం వెనక మీఅందరి సహాయ ,సహకారాలు ఉండడంతోనే సాధ్యమైందన్నారు.ఇదే విధంగా అందరి సహకారాలు అందిస్తూ ప్రోత్సహిం చాలని కోరారు.తమకు శు భాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# నాయకులు మంచి చేయాలి సంకల్పం ఉంటే జరుగుతుంది

జనసేన నాయకుడు కొట్టే శ్రీహరి



నందలూరు మేజర్ న్యూస్:రాజకీయ పార్టీలోని నాయకులు ప్రజలకు మంచి చేయాలని సంకల్పం ఉంటే కచ్చితంగా ఉపయోగకరంగా ఉంటుందని రాజంపేట నియోజకవర్గం జనసేన నాయకుడు కొట్టే శ్రీహరి నిరూపించాడు. వివరాల్లోనికి వెళ్తే నందలూరు నుండి రాజంపేటకు వెళ్లే ప్రధాన రహదారి మరియు చెయ్యేరు నదిపై ఉన్న బ్రిడ్జ్ గుంతల మయం అయ్యి వాహనదారులు వెళ్లేందుకు ఇబ్బందులు రెండు మూడు సంవత్సరాల నుండి అధికారులు చుట్టూ తిరిగిన పనులు జరగలేదని శ్రీహరి అన్నాడు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత రెండు సార్లు నేను ఆర్ అండ్ బి అధికారులకు సమాచారం ఇచ్చానని అనంతరం వారు నేషనల్ హైవే అధికారులను కలవమని చెప్పగా వారికి సమాచారం అందివ్వడంతో ఆదివారం వచ్చి రోడ్డుపై ఉన్న గుంతలను పూచే కార్యక్రమం చేయడం జరిగింది అని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం లో ప్రజలకు సరైన వసతులు కల్పించడంలో ముందుండాలన్న మా నాయకుడు జనసేనా అధినేత ఉప ముఖ్యమంత్రి మరియు పంచా యతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకొని ముందుకు పోతున్నామని కొట్టే శ్రీహరి తెలియజేశారు. గత వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎన్నిసార్లు రోడ్డు సమస్యలను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లిన పెడచెవిని పెట్టే వారిని అది వారిలోపమా లేక అధికారంలో ఉన్న నాయకుల లోపము తెలియక పోయేది అని ఆయన అన్నారు. ప్రస్తుతం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా అడుగులు వేసుకుంటూ వచ్చినటువంటి కూటమి ప్రభుత్వం అన్ని సమస్యలపై పై స్థాయి నుండి కిందిస్థాయి అధికారుల వరకు పనులు చేపించి దిశగా ముందుకు పోతున్నామని ఆయన అన్నారు. చెయ్యేరునదిపైఉన్న బ్రిడ్జి రహదారిలోని గుంతలు పూడ్చడంలో మాకు సహకరించినఅధికారులకుఆయనప్రత్యేకధన్యవాదాలు తెలియజేశారు.

9.3.2025 సూర్య ఆదివారం

(గమనిక: వ్యక్తిగత జాతకము అనగా వ్యక్తి పుట్టి నపుడు అతని సమయం, స్థలం, జన్మ వివరాలు ఆధారముగా నిర్మించిన జన్మకుండలి ప్రకారము వ్యక్తికి నడుస్తున్న దశలు, అంతర్దశలు ప్రధానము. గోచారం ఫలితాలు చూసుకునేటప్పుడు ప్రధానముగా వ్యక్తిగత జాతకము లోని దశ అంతర్దశలు కూడా కలిపి చూసుకోవాలి. గోచార రీత్యా రాశి ఫలాలు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గా ఉంటే రాశి ప్రస్తుత అశుభ ఫలితాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు)

నిర్వహణ :
స్వర్ణకంకణ సన్మానిత,
జ్యోతిష్య చూడామణి,
జ్యోతిర్వాస్తు ప్రజ్ఞ విశారద
డా॥ఈడ్పుగంటి పద్మజారాణి

91 9849250852,
91 7506976164
padma.suryapaper@gmail.com

# 9.3.2025 నుండి 15.3.2025 వరకు ద్వాదశ రాశి ఫలితాలు



## మేష రాశి
అశ్వని 1,2,3,4 పాదములు , భరణి 1,2,3,4 పాదములు కృత్తిక 1వ పాదము

వారం ప్రారంభంలో మీ సామర్థ్యానికి తగిన గుర్తింపు. వ్యక్తుల సహకారం బాగుంటుంది రహస్య శత్రువుల వల్ల ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ఆత్మీయులైన వ్యక్తులతో చర్చించి సమస్య యపరిచి పరిస్థితులను అధిగమించ గలుగుతారు. నిర్ణయ సామర్థ్యం ఉంటుంది ప్రశాంతత పెరుగుతుంది వృత్తిలో నిర్ణయాలు తీసుకుంటారు.కుటుంబములోని ముఖ్య వ్యక్తులతో, వారి యొక్క సహకారంతో వ్యాపారంలో అభివృద్ధి సాధిస్తా రు. వ్యాపార అంశాలు శ్రమ, అధిక ఒత్తిడితో కూడుకొని ఉన్నప్పటికీ మీ సహజ సృజనాత్మకతతో మంచి ఆలోచనలతో సరియైన కమ్యూనికేషన్ తో అనుకున్నవి సాధించ గలుగుతారు. విద్యార్థులు విద్యా సంబంధమైన విషయాలలో కొంత శ్రద్ధ చూపించాలి ముఖ్యంగా తల్లి ఆరోగ్యం గృహ వాతావరణం పెట్టుబడులు చర్చలకి వస్తాయి.



## వృషభరాశి
కృత్తిక 2,3,4 పాదములు ,రోహిణి 1,2,3,4 పాదములు మృగశిర 1,2 పాదములు

వారం ప్రారంభంలో పరుషమైన మాటల వల్ల, ఆర్థిక సంబంధమైన అంశాలు అపార్థాలు చికాకులు రాకుండా కుటుంబ సభ్యులతో, స్నేహితులతో జాగ్రత్త వహించాలి. ఉద్వేగాలు నియంత్రించుకోవాలి. ప్రయాణ విషయాలు, తొందరపాటు నిర్ణయాలు, డ్రైవింగ్ సంబంధించి జాగ్రత్తలు తీసుకోవాలి. సంతానానికి విద్యా సంబంధమైన విషయాలలో అభివృద్ధి, జీవిత భాగస్వామికి వృత్తికి సంబంధించిన అంశాలలో తగిన గుర్తింపు గౌరవం, నూతన అవకాశాలు. పలుకుబడి కలిగిన గౌరవనీయులైన గురు సంబంధీకులు, కళా రంగంలో ఉన్న వ్యక్తుల్నికలుస్తారు. వారం మధ్యలో మంచి నిర్ణయాలు తీసుకుంటారు పరాక్రమం పెరుగుతుంది, కింద వ్యక్తులు మీకు సహకారము ఇస్తారు. వృతి విషయాలలో అధికారులతో ఆకస్మిక చికాకులు



## మిథున రాశి
మృగశిర 3,4 పాదములు, ఆరుద్ర 1,2,3,4 పాదములు పునర్వసు 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో ఆరోగ్య సంబంధమైన ఖర్చులు అధికంగా ఉంటాయి ఆకస్మిక నిర్ణయాలు. సంతానము విద్యా విషయాలు, ప్రశాంతతని తగ్గిస్తాయి. కుటుంబ వాతావరణం, ఆర్థిక అంశాలు చర్చలు ఘర్షణాత్మకంగా ఉం డే అవకాశం వీలైనంత మౌనం మంచిది. మాటల వల్ల అపార్థాలు రాకుండా ఉండడం మేలు. తదుపరి మీ సామ-ర్థ్యం పెరుగుతుంది,ఆర్థిక విషయాలు హెచ్చుతగ్గులు. రు-ణముల విషయంలో రుణదాతలు ఒత్తిడి అధికంగా ఉంటుంది. తండ్రిగారి సహకారం లభిస్తుంది. ఇతరుల సహాయంతో మీ పనులు సులభంగా నెరవేర్చుకోగలుగుతారు, తండ్రి ఆరోగ్యం మీద శ్రద్ధ తీసుకుంటారు. ఉన్నతస్థాయి వ్యక్తులతో సలహా సంప్రదింపులు



## కర్కాటక రాశి
పునర్వసు 4వ పాదము పుష్యమి 1,2,3,4 పాదములు ఆశ్లేష 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలోముఖ్యంగా భావ ప్రకటన సమయంలో భావోద్రేగాలను నియంత్రించుకోవాలి. మానసిక ఒత్తిడి విషయంలో యోగ మెడిటేషన్ మంచిది. ముఖ్యమైన విషయాలు, గవర్నమెంట్ సంబంధ పనుల విషయం, రు-ణములు ఆర్థిక అంశాలు వాయిదా పడ్డం, ఆలస్యాలు చికాకును కలిగిస్తాయి. సమయానికి ఆహార స్వీకరణ నిద్ర విశ్రాంతి అవసరం. బంధువర్గంతో మాట పట్టింపులు లేకుండా ముందుకు వెళ్లాలి. అధిక ఒత్తిడి శ్రమ, ముఖ్యముగా వ్యాపార భాగస్వామి వ్యవహారాలలోనూ ప్రయాణాలలోనూ అధికంగా ఉంటాయి. జీవిత భాగస్వామి తరుపు బంధువులతో ఆర్థిక, సహకార సంబంధమైన విషయాలలో చికాకు



## సింహ రాశి
మఖ 1,2,3,4 పాదములు, పుబ్బ 1,2,3,4 పాదములు ఉత్తర 1వ పాదము

వారం ప్రారంభంలోఆగిన పనులు ముందుకు సాగుతాయి చిన్ననాటి మిత్రులను కలుస్తారు. వృత్తి సంబంధమైన విషయాలు కొంతవరకు అనుకూలం. ఆర్థిక అంశాలు, పెద్దల సహకారం లభిస్తాయి. శత్రు రోగ రుణాలు మీద విజయం సాధిస్తారు. రుణాలు వసూలు అవుతాయి రోగ నిరోధక శక్తి పెరుగుతుంది పోటీలలో విజయాలు సాధిస్తారు. పడిన శ్రమకి తగిన ప్రతిఫలం లభిస్తుంది సంఘంలో గుర్తింపు గౌరవం లభిస్తుంది వారం మధ్యలో వృత్తిలో శ్రమ, ఖర్చులు, సమయానికి విశ్రాంతి లోపం. కొలీగ్స్ సహకారంతో సమ యానికి పనులు నిర్వర్తించడానికి, పై అధికారులతో మాట పడకుండా ఉండడానికి అధిక శ్రమ చేస్తారు. తదుపరి ఆరోగ్యము, ఆర్థిక అంశాలు కొంత ఇబ్బంది, పనులు వాయిదా వేస్తారు.



## కన్యా రాశి
ఉత్తర 2,3,4 పాదములు, హస్త 1,2,3,4 పాదములు చిత్త 1,2 పాదములు

వారం ప్రారంభంలోవృత్తిపరమైన విషయాలలో మీ ఆలోచనలు ఆశించిన స్థాయిలో ఫలితములు కొంతవరకు ఉంటాయి. శ్రమ బాధ్యతలు అధికంగా ఉంటాయి గౌరవం దక్కుతుంది వృత్తి సంబంధించిన విషయాలలో మార్గదర్శకులతో పెద్దలతో కొలీగ్స్ తో విభేదాలు రాకుండా జాగ్రత్తగా ఉండాలి. ప్రశాంతత తక్కువగా ఉంటుంది.ఆర్థిక అంశాలు అనుకూలం. ఆత్మీయులైన ఇష్టమైన వ్యక్తులు సంప్రదింపులు సామాన్యం. వారం మధ్యలో ఎదురుచూస్తున్న వర్తమానాలు అందుకుంటారు, ఆగిన పనులు ముందుకెడతాయి. ఆర్థిక విషయాలు, సంతాన విషయాలు, ఉపాసన అనుకూలంగా ఉంటాయి. తల్లితరపు బంధువులతో మీ ఆలోచనలు అనుకూలంగా ఉంటాయి. సంతోషకరమైన వాతావరణాన్ని గడుపుతారు.



## తులారాశి
చిత్త 3,4 పాదములు స్వాతి 1,2,3,4 పాదములు , విశాఖ 1,2,3 పాదములు

వారం ప్రారంభంలోదూర ప్రయాణాలు ఒత్తిడి అలసటతో కార్యాలు ప్రారంభిస్తారు కుటుంబ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. ఆర్థిక సంబంధమైన విషయాలు, శుభకార్యాల నిమిత్తం చర్చలు జరుగుతాయి. కుటుంబ పెద్దల్ని శ్రేయోభిలాషులని కలిసి వారి ఆశీస్సులు తీసుకుంటారు. ఉన్నత విద్య కొరకు ప్రయత్నం చేసే విద్యార్థులకు శ్రమతో ఫలితాలు. వారం మధ్యలో వృత్తి సంబంధమైన విషయాలు. మీ సృజనాత్మకత, కొలీగ్స్ సహకారంతో పనులు పూర్తి చేయడం, వ్యాపార వ్యవహారాలు అనుకూలంగా ఉండడం, ఆశించిన ఫలితాలు. ఎదురుచూసిన వార్తలు అందుకుంటారు ఆలోచనలు ఫలిస్తాయి. శత్రువుల మీద విజయం సాధిస్తారు రు-ణసంబంధమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి



## వృశ్చిక రాశి
విశాఖ 4 పాదము అనురాధ 1,2,3,4 పాదములు, జ్యేష్ఠ 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో మానసికంగా ఏదో తెలియని నిరాశ గందరగోళం. మాటల విభేదాలు రాకుండా జాగ్రత్తగా ఉండాలి. కుటుంబ సభ్యులతో ఘర్షణాత్మకమైన వైఖరి. అన్నదమ్ములతో మాట పట్టింపులు రాకుండా జాగ్రత్త వహించాలి. అనుకోని ఆందోళనలు, ఆకస్మిక ప్రయాణాలు చికాకులు ఇబ్బంది కలిగిస్తాయి. ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదా. ఆరోగ్యం ప్రత్యేక శ్రద్ధ. ప్రశాంతత కొరకు మెడిటేషన్ దైవారాధన ఆధ్యాత్మిక ప్రదేశ సందర్శన. వారం మధ్యలో ఉన్నత విద్య కొరకు ప్రయత్నం చేస్తే విద్యార్థులకు మిత్రుల సహకారంతో అవకాశాలు. జీవిత భాగస్వామి బంధువుల సహకారంతో వ్యక్తులకు ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిపరమైన విషయాలలో అధికారులతో రాజకీయ నాయకులతో చర్చించి కొత్త నిర్ణయాలు తీసుకుంటారు. ఉన్నత స్థాయి ఉన్నత అధికారుల మాట సహాయంతో వృత్తిపరమైన అభివృద్ధి.



## ధనస్సు రాశి
మూల 1,2,3,4 పాదములు పూర్వాషాఢ 1,2,3,4 పాదములు ఉత్తరాషాఢ 1వ పాదము

ప్రారంభంలో ఉద్వేగాలు చాలా అధికంగా ఉంటాయి. నూతన వ్యక్తులతో వ్యాపార భాగస్వాములతో ఆర్థికపరమైన విషయాలలో ఘర్షణాత్మకమైన పరిస్థితులు రాకుండా జాగ్రత్త పడాలి. అప్పుడే మైత్రి బంధాలు బలపడతాయి, తగిన గుర్తింపు గౌరవం. ఇంతకుముందు ఇచ్చిన వ్యక్తుల దగ్గర నుంచి రావలసిన ధనాన్ని కొంతమేర అందుకుంటారు. ఆకస్మికమైన ఆధ్యాత్మిక పరమైన ఖర్చులు డొనేషన్లు చారిటబుల్ ట్రస్టుల విషయంలోనూ శుభకార్యాల నిమిత్తం అధికంగా ఉంటాయి. వారం మధ్యలో ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. ముఖ్యంగా పనులు వాయిదా ఆటంకాలు చికాకును కలిగిస్తాయి మానసిక ప్రశాంతత తగ్గుతుంది. ఉద్వేగాలను నియంత్రించుకోవాలి. రోగ నిరోధక శక్తిని పెంచుకుంటూ, యోగ మెడిటేషన్ మొదలైంది చేయడానికి



## మకర రాశి
ఉత్తరాషాఢ 2,3,4 పాదములు, శ్రవణం 1,2,3,4 పాదములు ధనిష్ఠ 1,2 పాదములు

వారం ప్రారంభంలో రోగ నిరోధక శక్తిని పెంచుకోవాలి నైపుణ్యాలు పెరుగుతాయి. సంతృప్తి తక్కువగా ఉంటుంది. శ్రమతో కార్యక్రమాలు ప్రారంభిస్తారు. వృత్తికి సంబంధించిన విషయాలు కొంతవరకు లాభదాయకంగా ఉంటాయి.ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం శ్రమతో గౌరవాన్ని ఆదాయాన్ని పెంచుకుంటారు. శత్రువుల మీద విజయం సాధిస్తారు. న్యాయ సంబంధమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి. నూతన వృత్తుల కొరకు ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. వారం మధ్యలో మైత్రి బంధాలు బాగుంటాయి సంఘంలో గుర్తింపు గౌరవం అభివృదికరంగా ఉంటుంది. జీవిత భాగస్వామితో అనుకూలమైన వాతావరణం. తదుపరి గృహాలంకరణ కొరకు, వ్యక్తిగత అవసరముల కొరకు కొనుగోలు ప్రయత్నం చేస్తారు



## కుంభ రాశి
ధనిష్ఠ 3,4 పాదములు శతభిషం 1,2,3,4 పాదములు, పూర్వాభాద్ర 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో ఇష్టమైన వ్యక్తుల కొరకు, లేదా సంతానము అభివృద్ధి కొరకు అధికమైన ఖర్చులు చేస్తారు. తల్లితండ్రుల సహకారంతో భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించుకుంటారు. సృజనాత్మకత బాగుంటుంది. వృత్తిపరమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి. ఆదాయం కన్నా శ్రమకి తగిన గౌరవము గుర్తింపు లభిస్తుంది. వ్యాపార భాగస్వాములతో మైత్రి బంధాలు బాగుంటాయి. శ్రమకి తగిన గుర్తింపు గౌరవం లభిస్తుంది. వ్యాపారాన్ని విస్తరించే ఆలోచనలో ఉంటారు. ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. సోషల్ మీడియా మొదలైన చోట్ల మీ నెట్వర్క్ ఉపయోగించి వృత్తి వ్యాపారాల్లో అభివృద్ధి కొరకు కొత్త కమ్యూనికేషన్ విధానాలు రూపొందిస్తారు. వ్యాపార భాగస్వాములతోనూ, ఉన్నతాధికారులు రాజకీయ నాయకులు వారి సహకారం.



## మీనరాశి
పూర్వాభాద్ర 4 వ పాదము ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు రేవతి 1,2,3,4 పాదములు

చంద్రుడు కుజునితో కలిసి చతుర్థ స్థానంలో ఉండటం వల్లప్రశాంతత తక్కువగా ఉంటుంది. ముఖ్యంగా ఉన్నత విద్య, దూర ప్రయాణాలు మొదలైన విషయాలల, సిరాస్తులు, తల్లి ఆరోగ్యం, విద్యా సంబంధమైన విషయాలు, గృహ వాహన అంశాల మీద ఎక్కువ ఫోకస్ చేస్తారు. తండ్రి పెద్దల సహకారం అందుతుంది. ఆధ్యాత్మిక ఆలోచనలు అధికంగా ఉంటాయి.విద్యార్థుల కష్టంతో పనిచేసే శ్రమతో విజయాలు సాధిస్తారు. వ్యక్తిగత ఆరోగ్యం మీద, ముఖ్యంగా కంటికి సంబంధించిన శ్రద్ధ అవసరం. ధైర్యం, పరాక్రమం, నిర్ణయ సామర్థ్యం, కమ్యూనికేషన్ విధానం పెరుగుతాయి. వారం మధ్యలో సంతానం యొక్క అభివృద్ధి ఎదుగుదల కొరకు ఆందోళన అధికంగా ఉంటుంది. మీ ఆలోచనలు ఫలిస్తాయి

# ఈనెల 12న చిట్టిఅన్నవరంలో శ్రీసత్యదేవ సదనం ప్రారంభం



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మండలంలోని చిప్పిలి గ్రామం, చిట్టిఅన్నవరంలో వెలసిన శ్రీసత్యనారాయణ స్వామి ఆలయంలో జరిగిన సమావేశంలో ఆలయ అధ్యక్షుడు కంచేపల్లి అమరనాథ్ ప్రసంగిస్తూ మదనపల్లె అఖిల బ్రాహ్మణ సేవా సమాఖ్య వారి సహకారంతో గాయత్రి ఆర్ష విద్యామందిర్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో భక్తాగ్రేసరులు,శ్రేయోభిలాషులు,మహాదాతల సహాయ సహకారములతో ఆలయ ప్రాంగణం నందు నూతనంగా నిర్మించిన శ్రీసత్యదేవ సదనం ప్రారంభోత్సవ కార్యక్రమం ఈ నెల 12 తేదీ బుధవారం ఉదయం 9 గంటలకు జరుపుటకు నిర్ణయించినట్లు ,ఆ కార్యక్రమములో భక్తాగ్రేసరులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఆలయ ప్రధాన కార్యదర్శి వైద్యం రామకృష్ణ శర్మ కార్యక్రమ వివరాలను వెల్లడించారు.12వ తేదీ బుధవారము ఉదయం 7 గంటలకు గోపూజ,గణపతి పూజ,నవగ్రహ, రుద్ర,లక్ష్మీనారాయణ హోమములు,9.21 శ్రీసత్యదేవ సదనం ప్రారంభోత్సవ కార్యక్రమం,తదుపరి మహాపూర్ణాహుతి,శ్రీసత్యదేవుని వ్రతము జరుగునన్నారు.అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు కు శ్రీశ్రీశ్రీ అభినవోద్దండ విద్యా శంకర భారతీ మహా స్వామి వారిచే అనుగ్రహ భాషణం,ఆశీర్వచనం తదుపరి తీర్థప్రసాద వినియోగం కార్యక్రమం జరుగునన్నారు.అఖిల బ్రాహ్మణ సేవా సమాఖ్య అధ్యక్షుడు అక్షింతల కుమారస్వామి మాట్లాడుతూపై కార్యక్రమాలలో భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఆలయ వ్యవస్థాపక సభ్యులు నెమలి వెంకట రమణరావు,ధర్మకర్తలు మహేశ్వరుల శివశంకర్, మునిగోటి శ్రీనివాస శర్మ,విరూపాక్షం దివాకర్,వేదాంతం చంద్రశేఖర బాబు,మహిళాసభ్యురాండ్లు శ్రీమతి వైద్యం లలిత పరమేశ్వరి,ఉప్పెనెల్లి విజయలక్ష్మి,అప్పలభట్ల శ్రీలత,మహేశ్వరుల యశోదమ్మ,మునిగోటి ఉమాలక్ష్మీ శర్మ,ఆలయ అర్చకులు ఫణితేజ శర్మలు పాల్గొన్నారు.

# పరిశుభ్రతకు దూరంగా చిట్వేలి తహశీల్దార్ కార్యాలయ పరిసరాలు



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ముఖ్యమంత్రి నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వరకు స్వచ్ఛంధ్రా కార్యక్రమాన్ని కచ్చితంగా ప్రతినెలా మూడవ శనివారం అందరూ పాటించాలని పరిసరాలు ఎక్కడా కూడా అపరిశుభ్రత ఉండకూడదని తెలియజేస్తూ ఉంటే చిట్వేలిఅధికారులకు మాత్రం ఆ విషయం వారికి సరిగా అర్థమైనట్లుగా లేదు ముఖ్యంగా మండల మెజిస్ట్రేట్ కార్యాలయమైన తహశీల్దార్ కార్యాలయం ముఖ్యంగా వెనక భాగం అపరిశుభ్రతకు నిలయంగా ఉంది పనిచేసే కార్యాలయం దేవాలయం లాంటిది ఎప్పుడూ కూడా కార్యాలయం లోపల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవలసిన అవసరం వారికి ఉంటుంది కానీ ఇక్కడ అధికారులు మాత్రం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు రాబోయే మూడవ శనివారం అయినా సరే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ప్రభుత్వం ఆదేశానుసారం మూడవ శనివారం కచ్చితంగా పాటించి వారి కార్యాలయ పరిశుభ్రతకి ప్రాముఖ్యం ఇవ్వాలని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు



# ఆ సౌకర్యానికి నిలయం చిట్వేలి ఆర్టీసీ బస్టాండ్

– రేషన్ బియ్యం నిల్వపై సర్వత్రా అనుమానాలు



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి ఆర్టీసీ బస్టాండ్ తీవ్ర అపరిశుభ్రంగా ఉంటూ ప్రజలకు అసౌకర్యాన్ని కలిగిస్తుంది విజయవాడ నుండి నెల్లూరు దూర ప్రాంతాల నుండి ప్రయాణికులు ఉదయం 5 గంటలకే విజయవాడ బండిలో వచ్చి చిట్వేలు లో దిగిన ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తుంది కనీసం మరుగుదొడ్లు కూడా అందుబాటులో లేకపోవడం విమర్శలకు నిలయంగా మారింది పిచ్చి మొక్కలు కంపచెట్లకు నిలయంగా బస్టాండ్ పరిసరాలు కనబడుతూ ఉన్నాయి అనేక సార్లు ఉన్నతాధికార దృష్టికి తీసుకుపోయినప్పటికీ కూడా స్పందించక పోవడం దారుణం ఆర్టీసీ బస్టాండులో ఉన్న టువంటి గదిలో అనేక రకాలైన సరుకులు రేషన్ బియ్యం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారము ముఖ్యంగా ఆర్టీసీ బస్టాండ్‌లో రేషన్ బియ్యం బహిరంగ కనపడుతూ ఉన్నప్పటికీ ఆ బియ్యము అక్కడికి ఎలా వచ్చాయి అన్నది ప్రశ్నార్థకంగా మారుతుంది ఒకవేళ వ్యాపారస్తులు ఎవరైనా సరుకులు అమ్మి డబ్బులు తీసుకోవాలి కానీరేషన్ బియ్యం అక్కడ ఎలా వచ్చాయి అన్నది మిలీనియం డాలర్ల ప్రశ్న తక్షణమే మండల స్థాయి అధికారులు ముఖ్యంగా రెవెన్యూ జోక్యం చేసుకొని చర్యలు తీసుకుంటారని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# డాక్టర్ ఏ.ఆర్.సురేష్ సేవలు,జ్ఞాపకాలు ఎప్పటికీ మరువలేం

– సంతాప సమావేశంలో కొనియాడిన ప్రముఖులు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** బి.సి నాయకులు,విశ్వబ్రాహ్మ ణ,స్వర్ణకార సంఘం,ఇతర కుల సంఘాలు అధ్యక్షులు, గౌరవాధ్యక్షులుగా అంతర్జాతీయ కరాటే మాస్టర్ స్వర్గీయ డాక్టర్ ఎ.ఆర్.సురేష్ సంతాప సమావేశాన్ని20వవార్డు (బాధ్యులు) కౌన్సిలర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి, జాతీయ విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్య క్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి సహ కారంతో ఆదివారంఘనంగానిర్వహిం చారు.ఇందులో భాగంగా సురేష్ చిత్రప టానికి పూలమాలలు వేసి మౌనం పాటిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే సురేష్ భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ ఆయన చేసిన కార్యక్రమాలు నిలిచిపోతాయన్నారు. ముఖ్యంగా కరాటేలో మదనపల్లి కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి కరాటే సురేష్ అని కొనియాడారు.అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కరాటే విద్యార్థులు, తల్లితండ్రులు,స్వర్ణకార,విశ్వబ్రాహ్మణ సభ్యులు మ.ర.సం ప్రధాన కార్యదర్శి లింగాల యుగంధరాచారి,నారాయణ,కుమార్,చిన్న,విశ్వా,రెడ్డన్న,నవ జీవన్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి కామ్రేడ్ కృష్ణమూర్తి,కరాటే మాస్టర్ మణిసాయి పాల్గొన్నారు.

# రాజంపేటలో 30 పోలీస్ యాక్ట్

**రాజంపేట, మేజర్ న్యూస్ :** రాజంపేట పట్టణ పరిధిలో 30 పోలీసు ఆక్ట్, సెక్షన్ 163బిఎన్ఎస్అమలులో ఉందని సిఐ రాజా తెలిపారు. ధర్నాలు, రాస్తా రోకో, ర్యాలీలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. వీటికి పోలీసుల అనుమతి తప్పనిసరిగా ఉండాలన్నారు. నలుగురికి మించి ఎక్కడా గుమి కూడా రాదని.. ప్రార్థనల తర్వాత.. ప్రార్థన స్థలాలను వదిలి వెళ్లాలని సూచిం చారు. తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తే కఠిన చర్యలుతీసుకుంటామని హెచ్చరించారు.




# గంగమ్మ తల్లికి బోనాలు

**గాలివీడు,మేజర్ న్యూస్ :** మండలంలోని బోరెడ్డిగారిపల్లెపంచాయతీప్రజలు ఆదివారం గంగమ్మకు ప్రత్యేక బోనాలను సమర్పించారు. ప్రతి ఏడాది లక్కిరెడ్డిపల్లి మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీ గంగమ్మ జాతర అనంతరం వచ్చే ఆదివారం బోడి గారి పల్లి లో వెలసిన బోనాలు పట్టడం ఆనవాయితీగా వస్తున్నదని గ్రామ ప్రజలు పేర్కొన్నారు. తరతరాలుగా ఈ ఆనవాయితీ కొనసాగిస్తున్నామని అందులో భాగంగా ఈ ఆదివారంకూడాఘనంగాఅమ్మవారికి బోనాలనుసమర్పించిమొక్కుబడులను తీర్చుకున్నామని తెలిపారు. అమ్మవారికి ప్రత్యేక బోనాలు ఏర్పాటుచేయడంవలన గ్రామం లో పంటలు సమృద్ధిగాపడడంతోపాటుప్రజలుసుఖ సంతోషాలతో జీవనాన్ని గడుపుతారని తెలిపారు.

